www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల

కుమురం భీం-ఆసిఫాబాద్

శనివారం 03 జూన్ 2023

అదుపుతప్పి బోల్తా పడిన లారీ

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై వడ్ల లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం మామడ మండల కేంద్రం నుంచి వడ్లు లోడ్ చేసుకొని కుంటాల వెళు తున్న(టిఎస్16 యుబి 3908) లారీ న్యూలోలం గ్రామం వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. లారీ స్టీరింగ్ లాక్ పడడంతో కదలలేని స్థితిలో ఉన్న లారీ హఠాత్తుగా బోల్తా పడింది. వెంటనే తేరుకున్న డ్రైవర్ రహీం లారీ లోంచి బయటపడ్డాడు. లారీలో ఉన్న వడ్ల బస్తాలు నేలపాలయ్యాయి. బోల్తా పడిన లారీ నుజ్జునుజ్జయింది.



పాస్టర్లపై వ్యాఖ్యలు రాద్ధాంతం చేయొద్దు : ఎంపీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇటీవల జరిగిన జన సురక్ష మంచ్ సభలో తాను చేసిన వ్యాఖ్యలపై ఆందోళనలు, విమర్శలు చేయడాన్ని ఎంపీ సోయం బాపురావు ఖండిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాను చేసిన వ్యాఖ్యలను కొందరు రాజకీయ పబ్బం కోసం వక్రీకరించి తనను టార్గెట్ చేసుకొని విమర్శలు చేస్తున్నారన్నారు. వాస్తవంగా క్రైస్తవులంటే తనకు ఎలాంటి ద్వేషం లేదని, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తానన్నారు. అయితే ఏజెన్సీ ప్రాంతాలలో అమాయక ఆదివాసీలను కొందరు పాస్టర్లు ప్రలోభ పరుచుకొని బలవంతపు మత మార్పిడిలు చేస్తున్నారన్నారు. ఇంకో మతం వారు తమ జాతి యువతులకు మాయ మాటలతో లవ్ జిహాద్ ఉచ్చులో దించుతున్నారని తెలిపారు. దీంతో సనాతన సంస్కృతి, ఆదివాసీ ఆచారాలకు తీవ్ర విఘాతం కలుగుతోందన్నారు. కొందరు పాస్టర్ల తీరు గురించే తాను తీవ్రంగా స్పందించి వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందే తప్ప క్రైస్తవ మతాన్ని కించపరచడం తమ ఉద్దేశం కాదన్నారు. దీన్ని ఎవరు కూడా రాజకీయం చేయొద్దన్నారు.

ఆలూర్‌లో రైతుల ఆందోళన



నవతెలంగాణ-సారంగాపూర్

వరి ధాన్యం తరలింపులో జాప్యం చేస్తున్నారని ఆలూర్ రైతులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. అక్కడే ఉన్న పీఏసీఎస్ చైర్మన్ మాణిక్‌రెడ్డితో గోడును వెల్లబోసుకున్నారు. అకాల వర్షాలకు వరి ధాన్యం తడుస్తుందని, లారీలు రాకపోవడంతో తరలింపులో జాప్యం జరుగుతుందన్నారు. వర్షాకాలం ప్రారంభం కాకముందే వరి ధాన్యాన్ని తూకం వేయించి సమస్యను పరిష్కరించాలని చైర్మన్‌ను కోరారు. ఆలస్యం చేస్తే అధిక మొత్తంలో రైతు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్పందించిన చైర్మన్ త్వరలోనే వడ్లు తూకం వేసి మిల్లుకు తరలిస్తామని చెప్పడంతో రైతులు శాంతించారు. వారి వెంట వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు భుమేష్ ఉన్నారు.

భర్త ప్రోత్సాహంతో డాక్టరేట్ సాధించిన స్వాతి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రతి భర్త విజయం వెనుక భార్య ఉంటుందని సాధారణం. కానీ భార్య విజయం వెనుక భర్త ఉన్నాడు. సంజయ్‌నగర్‌కు చెందిన స్వాతి భర్త ఉదారి జ్ఞానేశ్వరచారి ప్రోత్సాహంతో ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ సాధించింది. ముమ్మడి గంగాధర్-స్వరూప కూతురైన స్వాతి ప్రసిద్ధి చెందిన ఎన్ఐటి కర్నాటక నుండి కంప్యూటర్ సైన్స్ విభాగంలో 'ఎన్ హాన్స్ ఆర్కిటెక్చర్ ఫర్ అసిమెట్రిక్ క్వాంటం సిండ్రోం ఎర్రర్ కరెక్షన్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్' అంశంలో డాక్టర్ భావన రుద్ర గైడ్‌షిప్‌లో పరిశోధన చేశారు. 11 అంతర్జాతీయ పరిశోధన పత్రాలను సమర్పించి డాక్టరేట్ పట్టా పొందారు. ఈ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేయడం వెనక భర్త, కుమారుని సహకారం ఎంతో ఉందని స్వాతి తెలిపింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, అత్తమామలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వాతిని అభినందించారు.

సంస్కృతీ సాంప్రదాయానికి చిహ్నాం శివాజీ



నవతెలంగాణ-నార్నూర్

సంస్కృతీ సంప్రదాయానికి ఛత్రపతి శివాజీ మహారాజ్ చిహ్నమని జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, బిజెపి రాష్ట్ర నాయకులు రాథోడ్ రితేష్ అన్నారు. శుక్రవారం తాడిహత్నూర్ గ్రామంలో నిర్మించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో మాట్లాడారు. ముందుగా గ్రామ సర్పంచ్ మధుకర్ రాథోడ్, వైస్ ఎంపిపి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ విష్ణుతో పాటు గ్రామంలోని యూత్ సభ్యులు వేద పండితులతో పూజలు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో పయనించాలన్నారు. 4న శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గణేష్ రాథోడ్, బీసి సంఘం రాష్ట్ర నాయకులు గోపీనాథ్ గిట్టే, విగ్రహ దాత సురేష్ సంతోష్ కేంద్రే, మార్కెట్ కమిటీ సభ్యులు కోటగిరి విశాల్, శివాజీ యూత్ కమిటీ సభ్యులు ఫడ్ రవీందర్, అన్నాభావు సాఠే కమిటీ జిల్లా అధ్యక్షుడు ఉద్ధవ్ కాంబ్లే, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావ్, ఫ్యాక్స్ డైరెక్టర్ దుర్గే కాంతారావ్ పాల్గొన్నారు.

ఆలయంలో భక్తుల కోలాహలం

నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం భక్తుల కోలాహలం నెలకొంది. వేసవి సెలవులు శుభ ముహూర్తాలు ఉండడంతో అమ్మవారిని దర్శించుకోడానికి తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఉదయం నుండి భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించి నది తీరాన గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారి దర్శన అక్షరాభ్యాస క్యూలైన్లలో బారులు తీరారు. అమ్మవారి అక్షరాభ్యాస మండపాలలో చిన్నారులకు ఆలయ అర్చకులచే ప్రత్యేక అక్షరాభ్యాస పూజలు జరిపించి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఈఓ విజయరామారావు సిబ్బంది దగ్గరుండి ఏర్పాట్లు చేశారు. అమ్మవారి అన్నదాన సత్రంలో భక్తులకు ఆలయం తరపున ఉచిత అన్నదాన ప్రసాద వితరణ చేశారు. అక్షరాభ్యాస పూజలు లడ్డూ ప్రసాదాల విక్రయాల ద్వారా ఆలయానికి రూ.12లక్షల వరకు ఆదాయం సమకూరినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

న్యూయార్క్‌లో రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికిన 'కంది'

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటనలో పాల్గొనేందుకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి న్యూయార్క్ చేరుకున్నారు. అంతకు ముందే రాహుల్ పర్యటనలో ఉన్న ఆదిలాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాసరెడ్డి, ఆయన సోదరుడు సాఫ్ట్‌వేర్ కంపెనీ ఎండి కంది రాకేష్‌రెడ్డి రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. రేవంత్‌కు కంది శ్రీనివాసరెడ్డి తన తమ్ముడిని పరిచయం చేశారు. చిన్న వయసులోనే అమెరికాలో సాఫ్ట్‌వేర్ కంపెనీ నడుపుతున్న రాకేష్‌రెడ్డిని రేవంత్ అభినందించారు. అనంతరం జిల్లా రాజకీయాలపై ఇరువురు చర్చించుకున్నారు.

అంబరాన్నంటిన దశాబ్ది సంబురం..!

- ఉమ్మడి జిల్లాలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు
- జాతీయ జెండా ఎగురవేసిన మంత్రి, ప్రభుత్వ విప్‌లు
- కార్యాలయాల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



నిర్మల్‌లో వేడుకల్లో పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిదేండ్లు పూర్తయి..పదేండ్లలోకి అడుగిడిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహించిన దశాబ్ది సంబురం అంబరాన్నంటింది.ఆయా జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను శుక్రవారం జిల్లా అధికార యంత్రాంగాలు ఘనంగా నిర్వహించాయి. ఆయా జిల్లాల కలెక్టరేట్ల వద్ద నిర్వహించిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆదిలాబాద్‌లో ప్రభుత్వ విప్ గంప గోవర్దన్, మంచిర్యాలలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ (శంభీపూర్)సుంకరి రాజు జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ ఏర్పాటుచేసిన సభలో పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి..సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి తేనేటి విందులో పాల్గొన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామాలు, వార్డుల్లో జాతీయ జెండాలను ఎగురవేసి సంబరాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశం మేరకు దశాబ్ది ఉత్సవాలు ఆయా శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

సంక్షేమంలో అగ్రగామిగా నిలుపుదాం

- అన్ని రంగాల్లో గణనీయమైన వృద్ధి సాధించాం
- మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు అధిగమించాం
- ప్రభుత్వ విప్ గంప గోవర్దన్
- కలెక్టరేట్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ





నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు అధికార యంత్రాంగం కృతనిశ్చయంతో పనిచేస్తోందని ఇదే ఒరవడిని కొనసాగించాలని ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన వృద్ధి సాధిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగరథ పథకంలో జిల్లాలో తాగునీటి కష్టాలను అధిగమించామని స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో తేనేటి విందు ఏర్పాటుచేశారు. అంతకుముందు స్థానిక ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనం ఎదుట ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు.. అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్దన్, ఎమ్మెల్యే జోగురామన్న, డీసీసీబీ చైర్మెన్ అడ్డిభోజారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అదనపు కలెక్టర్ నటరాజ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో గణనీయమైన వృద్ధి

వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన వృద్ధి సాధించిందని తెలిపారు. గతంలో జిల్లాలో 4.88లక్షల ఎకరాల్లో సాగు కాగా ఈ ఏడాది 7.33లక్షలకు సాగు విస్తీర్ణం పెరిగిందని గుర్తుచేశారు.పెట్టుబడి సాయం కింద జిల్లాలో 1,47,161మందికి రైతుబంధు అందజేస్తున్నామని, 2364మందికి రైతుభీమా కింద రూ.5లక్షల చొప్పున అందజేసినట్లు వివరించారు. రైతులు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ఉద్యానవనశాఖ ద్వారా 1147 ఎకరాల్లో ఆయిల్‌పాం సాగు చేయగా రైతులకు రూ.1.58కోట్లు రాయితీ అందించినట్లు తెలిపారు. పెన్‌గంగా ప్రాజెక్టు నిర్మాణానికి రూ.1596కోట్లతో పరిపాలన అనుమతులు వచ్చాయని, చనకా-కోర్టా బ్యారేజీ పంప్‌హౌజ్ నిర్మాణంతో పాటు పిప్పల్‌కోటి నిల్వ జలాశయం పనులు జరుగుతున్నాయని చెప్పారు. మిషన్ భగీరథ కింద జిల్లాలోని 1234 ఆవాస ప్రాంతాలకు రూ.337కోట్లతో ఇంటింటికి తాగునీరు అందిస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలకు 24గంటలు నిరంతరాయంగా..వ్యవసాయానికి ఉచితంగా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 71,742మందికి ప్రతి నెలా పింఛన్ అందజేస్తున్నామని, దళితబంధు పథకం కింద తొలి విడతలో జిల్లాలో 249మందికి రూ.24.65కోట్లను లబ్దిదారులకు అందజేసినట్లు పేర్కొన్నారు. గిరిజన ఇంజనీరింగ్ శాఖ ద్వారా 119 రహదారుల నిర్మాణానికి రూ.253.63కోట్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 72పనులు పూర్తయ్యాయని మిగితావి పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

అన్ని వర్గాలకు సంక్షేమం..!

తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తోందని వివరించారు. ఆడబిడ్డల పెండ్లీల కోసం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు జిల్లాలో 29,082మందికి రూ.264.18కోట్లను అందించినట్లు చెప్పారు. భూమి కొనుగోలు పథకం కింద 1821 కుటుంబాలకు 4673 ఎకరాలను పంపిణీ చేశామని వివరించారు. జిల్లా కేంద్రంలో రూ.2కోట్లతో అంబేద్కర్ భవన నిర్మాణ పనులు పూర్తిచేసినట్లు చెప్పారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం మన ఊరు- మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందని ఇందులో భాగంగా జిల్లాలో 237 పాఠశాలల్లో అన్ని రకాల మౌళిక వసతులు కల్పించామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించిన 39,565మందికి కేసీఆర్ కిట్లను అందజేశామని, రక్తహీనత నియంత్రణకు న్యూట్రిషన్ కిట్లను అందిస్తున్నామని, కంటి వెలుగు కింద 3.34లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసినట్లు వివరించారు. రిమ్స్ ఆస్పత్రికి రూ.11.65కోట్లతో ఎంఆర్ఐ వైద్య పరికరాన్ని మంజూరుచేశామన్నారు.

మారిన పల్లెల రూపురేఖలు

ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలతో పల్లె, పట్టణాల రూపురేఖలు మారాయని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు, సదుపాయాల కోసం ప్రభుత్వం రూ.436కోట్లు మంజూరు చేసిందని, పల్లెల్లో వైకుంఠదామాలు, క్రీడా ప్రాంగణాలు, ప్రకృతివనాలు, వ్యవసాయ కల్లాలు తదితర వాటిని నిర్మించినట్లు చెప్పారు. పురపాలకంలో రూ.3.82కోట్లతో జంక్షన్లు, రూ.4.79కోట్లతో సెంట్రల్ లైటింగ్, రూ.24.44కోట్లతో విశాలమైన రోడ్లు నిర్మించామన్నారు. గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న గొల్లకురుమలకు 5312 గొర్రెలు, మేకల యూనిట్లను అందించినట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలో రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జి కోసం రూ.97.20కోట్లు నిధులతో పనులు ప్రారంభమయ్యాయని, పట్టణంలో ఆరు వరుసల రహదారి పనులను రూ.44కోట్లతో చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల భవనాల కోసం రూ.55కోట్లు మంజూరయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. గిరివికాసం కింద 1578మంది గిరిజన రైతులకు రూ.11కోట్లతో 546 బోరుబావులు సదుపాయం కల్పించామన్నారు. నేరాలను అదుపు చేసేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటుచేశామని వివరించారు. నేరాల నియంత్రణలో పోలీసుశాఖ సమర్థవంతంగా పనిచేస్తోందని చెప్పారు.

అంగన్వాడీలను బీఎల్ఓ విధుల నుంచి మినహాయించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

అంగన్వాడీలను బిఎల్ఓ విధుల నుంచి మినహాయించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం డీబ్ల్యూఓ మిల్కాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.వెంకటమ్మ కె.సునీత మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు ఇప్పటికే ఐసిడిఎస్ పనులతో, ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంతో అవిశ్రాంతంగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. ఐసిడిఎస్ యేతర పనులతో ఐసిడిఎస్ విధులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని వాపోయారు. కొన్ని కేంద్రాల్లో హెల్పర్లు లేక మినీ అంగన్వాడీలు ప్రీస్కూల్ నడపడం, వంట చేయడం, రిపోర్టులు ఆన్‌లైన్ చేయడం వంటి అనేక పనులు చేస్తున్నామన్నారు. ఇన్ని విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలకు బిఎల్ఓ డ్యూటీలు వేయడం తలకు మించిన భారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఐసిడిఎస్ కమిషనర్ దివ్య దేవరాజన్‌ను కలిసి సమస్యలను తెలియజేయగా అంగన్వాడీలను బిఎల్ఓ విధుల నుంచి మినహాయించాలని సర్క్యులర్ జారీ చేశారని గుర్తు చేశారు. అంగన్వాడీల పని భారాన్ని దృష్టిలో ఉంచుకొని బిఎల్ఓ విధుల నుంచి మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఆర్.రత్నమాల, ఎం.సుభద్ర, టి.ముక్తా, ఎం.కళ్యాణి, భగీరథి, సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సత్యాగ్రహ దీక్ష



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సమగ్ర శిక్షా ఉద్యోగులకు పేస్కేలును అమలు చేసి తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళనకు దిగారు. స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లో అమరవీరుల స్థూపానికి నివాళ్లర్పించి ఆర్అండ్‌బీ అతిథిగృహం ఎదుట ఒక రోజు సత్యాగ్రహ దీక్షకు పూనుకున్నారు. పదిహేను ఏళ్లుగా విద్యాశాఖకు అనుబంధంగా ఉంటూ విద్యాపరమైన సేవలు అందిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తమను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను స్వాగతిస్తున్నామని, అదే సందర్భంలో దశాబ్దకాలంగా పోరాడుతున్న తమ న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పేస్కేలును అమలు చేయాలని కోరారు. ఉద్యమ నాయకుడిగా, కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా సీఎం కేసీఆర్ సానుకూల దృక్పథంతో స్పందించి వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వీరి సత్యాగ్రహ దీక్షకు పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, నాయకులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు రవీందర్‌రెడ్డి, స్వామి, అశోక్, శ్రీకాంత్, జలెందర్‌రెడ్డి, శ్రీనివాస్, వృకోధర్, గోపికృష్ణ పాల్గొన్నారు.

ఆలయంలోని పలు విభాగాలలో ఈఓ తనిఖీలు

నవతెలంగాణ-బాసర

సరస్వతి దేవి ఆలయంలోని పలు విభాగాలను శుక్రవారం ఈఓ విజయరామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. లడ్డూ ప్రసాదాల తయారి, అన్నదాన కేంద్రాన్ని తనిఖీ చేసి భక్తులను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయం లోపల క్యూలైన్‌లో తాగు నీటిని అందించేందుకు స్వచ్ఛంద సంస్థ సభ్యులను నియమించారు. లడ్డూ, పులిహోర సరిపడా భక్తులకు అందించాలని సిబ్బందికి ఈఓ సూచించారు. వీరి వెంట పిఆర్ఓ విలాస్ ఉన్నారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ముధోల్

నవతెలంగణ-ముధోల్

ముధోల్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతీయపతకం ఎగురవేశారు. మిఠాయిలు పంచి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తహసీల్దార్ తుకారాం, ఎంపిపి అయిషా అఫ్రోజ్‌ఖాన్, ఎంఈఓ మైసాజి, ముధోల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాజేందర్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

కడెం : తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కడెం గ్రామపంచాయతీ, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

కుభీర్ : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తూము లక్ష్మీబాయి, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంగాచరణ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విశ్వంబర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ షరీఫ్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీరా విజయ్‌కుమార్‌తో పాటు మండలంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ తూము లక్ష్మీబాయి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామాలను ఎంతో అభివృద్ధిపర్చారని తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఎలాంటి సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు గ్రామాలను సందర్శిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఆల్కతాయి సంజయ్, వైస్ ఎంపీపీ మోహినుద్దీన్, మాజీ జడ్పీటీసీ శంకర్ చవాన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్, కార్యదర్శి తూము రాజేశ్వర్, మాజీ చైర్మన్ కందుర్ సంతోష్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు పుప్పల పీరాజి, సూది రాజన్న, ఎంపీడీఓ లింబాద్రి, ఎంఈఓ చంద్రకాంత్ పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంతో పాటు గ్రామగ్రామాన ఘనంగా జరుపుకున్నారు. త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి మిఠాయిలు పంచుకున్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి పాల్దె అక్షర అనిల్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కరీం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ గంగాధర్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మెన్ పూండ్రు రమణారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయలో సర్పంచ్ విరేష్ కుమార్ జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో తెలంగాణ సమరయోధులను స్మరించుకున్నారు. వివిధ గ్రామాల్లో సర్పంచులు ఒడ్నం సవిత కృష్ణ, ఇట్టెడి గంగారెడ్డి, తిరుమల శ్రీనివాస్, నీలాబాయి రవి, సుంకరి సరిత రాజు, పోల పద్మ విక్రమ్, గుండ మధూకర్, తక్కల సంగీత రమణారెడ్డి, గంగలక్ష్మి భాగ్యారావు, అచ్యుత్‌రావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాబురావు, ఎంపిడిఓ మోహన్, ఎంపిఈఓ అజీజ్‌ఖాన్, ఏఓ స్రవంతి, ఏపిఓ సులోచన పాల్గొన్నారు.

బాసర : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శుక్రవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో విసి వెంకటరమణ, డైరెక్టర్ సతీష్‌కుమార్, ఆలయ కార్యాలయంలో ఈవో విజయరామారావు, ఎంపీపీ సునీత విశ్వనాథ్ పటేల్, తహసీల్దార్ కార్యాలయంలో సంతోష్ కుమార్, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ మహేష్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మణరావు జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

ఖానాపూర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే రేఖానాయక్ క్యాంపు కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి చౌక్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ చౌక్‌లో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో, మార్కెట్ ఆఫీస్, ఎంపిడిఓ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, టిఆర్ఎస్ పట్టణ శాఖ తెలంగాణ చౌక్‌లో, తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహానుభావులు, విద్యార్థుల త్యాగ ఫలితమే తెలంగాణ అని అన్నారు. తెలంగాణ వస్తే అంధకారమే అని అన్న నాయకులు కనుమరుగయ్యారని తెలిపారు.



దిలావర్‌పూర్

సారంగాపూర్ : మండల కేంద్రంలో వివిధ కార్యాలయాలతో పాటు అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలు ఎగురవేశారు. ఎంపీడీ కార్యాలయంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ ఆశ్రిత, సొసైటీలో ఛైర్మెన్‌లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, పోచమ్మ ఆలయం వద్ద చైర్మన్ చందు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు.

డివిస్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-బాసర



సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో డివిస్ సంస్థ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం ఆలయ ఈఓ విజయరామారావు ప్రారంభించారు. అంతకు ముందు వాటర్ ప్లాంట్‌లో ఆలయ అర్చకులు పూజలు చేశారు. ఈఓ మాట్లాడుతూ 5వేల లీటర్ల కెపాసిటీతో ఇప్పటి వరకు ఆలయ ప్రాంగణంలో ఐదు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్, ఏఈఓ సుదర్శన్‌గౌడ్, సంజీవ్‌రావు, హరీష్ మహరాజ్ పాల్గొన్నారు.

సరోజకు ఉత్తమ ఎంపీడీఓ అవార్డు

నవతెలంగాణ-సారంగాపూర్



ఎంపిడిఓ సరోజకు ఉత్తమ అవార్డు లభించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఈ అవార్డును శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జడ్పీ ఛైర్మెన్ విజయలక్ష్మీ చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు తదితరులున్నారు. అవార్డు అందుకున్న ఎంపిడిఓ సరోజకు మండల ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బేల

మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ నవాబ్ సర్ఫరాజ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వనిత గంభీర్ ఠాక్రె, అటవీ శాఖ కార్యాలయంలో ఇంచార్జి అధికారి రవి, పిహెచ్‌సిలో వైద్యాధికారి కృష్ణ వంశీ, పశువైద్య, వ్యవసాయ కార్యాలయాల్లో ఇంచార్జి అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అక్షిత పవార్, ఎంపీడీఓ మహేందర్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రె, కళ్లెం ప్రమోద్‌రెడ్డి, సతీష్ పవార్, జక్కుల మధుకర్, దేవన్న, బాల్‌చందర్, జితేందర్, బండి సుదర్శన్, మంగేష్ ఠాక్రె, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

అదిలాబాద్‌రూరల్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని యాపల్‌గూడలోని 2వ బెటాలియన్‌లో ఉత్సాహంగా జరుపుకున్నారు. కమాండెంట్ ఆర్.వేణుగోపాల్ తన సహచర అధికారులతో కలిసి జెండా ఎగురవేశారు. ఎస్-ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, పీజీలో ఉత్తమ ర్యాంకులు పొందిన పోలీసు కుటుంబానికి చెందిన విద్యార్థులకు షీల్డ్‌లు అందజేశారు. మావల, అదిలాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీలు దర్శనాల సంగీత ఏవన్, గండ్రత్ రమేష్ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్లు ఇమ్రాన్‌ఖాన్, శివరాజ్, ఎంఈఓ జయశీల జెండాలు ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు అరుణ, లక్ష్మీకాంత్, వైస్ ప్రెసిడెంట్ జంగు పటేల్, ఎంపీటీసీ బిక్షి గంగాధర్, కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్, బీఆర్ఎస్ నాయకులు సెవ్వ జగదీష్ యాదవ్ పాల్గొన్నారు.

ఆర్టీఓ కార్యాలయంలో..

ఆదిలాబాద్‌టౌన్ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో జిల్లా అధికారి పుప్పాల శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ వేడుకల్లో ఆదిలాబాద్ జిల్లా ప్రైవేట్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ట్రావెల్స్ సమస్యలను ఆర్టీవోకు వివరించారు. అటు ప్రైవేట్ ట్రావెల్స్‌లో అనుమతికి మించి సామగ్రి రవాణాను చేపట్టొద్దని ఆర్టీవో సూచించారు. కార్యక్రమంలో ఎంవీఐలు శ్రీనివాస్, రామారావు, సంతోష్‌రెడ్డి, మహేష్, సురేష్, ప్రదీప్‌గౌడ్, అభిలాష్, సాయిచరణ్, స్రవంతి, సూపరింటెండెంట్ జయవంత్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఊరూవాడల్లో, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి పోటే శోభ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాధర్, మేజర్ జిపిలో సర్పంచ్ కోరెంగా గాంధారితో పాటు వివిధ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

సిరికొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని సొంపల్లి, పొన్న, రాయిగూడ, సుంకిడి, వాయిపేట్, రిమ్మ తదితర గ్రామాలలో శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జెండావిష్కరణ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వర్ణ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సురేష్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం సంతోష్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నర్మద పెంటన్న, బిఆర్ఎస్, బీజేపీ అధ్వర్యంలో మండల అధ్యక్షులు బాలాజీ, అమూల్ జెండావిష్కరణ చేశారు.

బజార్‌హత్నూర్ : మండలంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



ఆదిలాబాద్‌రూరల్ : యాపల్‌గూడ బెటాలియన్‌లో విద్యార్థులకు షీల్డ్‌లు అందజేస్తున్న కమాండెంట్

జైనథ్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మరిశెట్టి గోవర్ధన్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు గేడం వర్ష, రైతుబంధు కోఆర్డినేటర్ లింగారెడ్డి, సర్పంచ్ దేవన్న పాల్గొన్నారు.

తలమడుగు : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం జాతీయ జెండాను ఎగుర వేసి జాతీయ గీతం ఆలపించారు. తహసీల్దార్ కార్యాలయంలో వనజారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మహేందర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నరేందర్, పశు వైద్య అధికారి దూద్‌రాం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వినోద్‌రెడ్డి, సహకార సంఘ భవనంలో ఉపాధ్యక్షుడు నల్ల పద్మాకర్‌రెడ్డి, గ్రామ పంచాయతీలో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, తెరాస గద్దె వద్ద కన్వీనర్ వెంకటేష్ జాతీయ జెండాలు ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి గోక గణేష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు దివ్య, ఎంపీడీవో రమాకాంత్, డిటి సంతోష్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకుడు రాజేశ్వర్, ప్రకాష్‌రావు, ఎంపీటీసీలు గౌరమ్మ, చంటి, బీఆర్ఎస్ నాయకులు గోక జీవన్‌రెడ్డి, కాటేపల్లి శ్రీనివాసరెడ్డి, గంగాధర్, నారాయణ, మగ్గిడి ప్రకాష్, కిషన్, పల్లవి, సునీత, షర్ఫుద్దీన్, దేవన్న, పలు శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



సిరికొండలో..



తలమడుగులో...



జైనథ్‌లో...

జాతీయ పతకావిష్కరణ చేసిన ఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర అవతరించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలో అడుగెడుతున్న వేళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని పోలీసు కార్యాలయాలలో ఘనంగా నిర్వహించింది. అందులో భాగంగా శుక్రవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటగా తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయుధ బలగాలతో గౌరవ వందనం మధ్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తామన్నారు. పోలీసు ముఖ్య కార్యాలయంలో అదనపు ఎస్పీ(పరిపాలన) ఎస్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు డి వెంకటి, ఎం శ్రీపాల్ జాతీయ పతాకాన్ని సాయుధ సిబ్బంది సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ డి వెంకటి, ఎం శ్రీపాల్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, మహిళా అధికారిని జైస్వాల్ కవిత పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించకపోతే తీవ్ర పరిణామాలు



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను పిలవకుండా ప్రోటోకాల్ పాటించకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎంపీపీ అజడే జయశ్రీ హెచ్చరించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గురువారం గంగాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు రూ. 10లక్షలతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారని, ఆ కార్యక్రమానికి సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపిపి, జెడ్పీటీసీలకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. ఎమ్మెల్యే ప్రోటోకాల్ లేకుండా స్థానిక ప్రజాప్రతినిధులను చిన్న చూపు చూస్తున్నారన్నారు. ఇతర గ్రామాల సర్పంచ్‌లను, బీఆర్ఎస్ కార్యకర్తలను పిలుచుకుని కార్యక్రమాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, తీరు మారకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే మానాజీ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బాబారావ్ పటేల్, గంగాపూర్ సర్పంచ్ ఆడె శ్రీరామ్, ఎంపీటీసీ గజానంద్, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, ఎంపీటీసీ కుమ్ర విజయ, మండల అధ్యక్షుడు బత్తిని సుధాకర్, మండల ఉపాధ్యక్షులు నర్సిములు, పాక్స్ డైరెక్టర్లు లింగన్న, చాట్ల విలీల్, షేర్‌సింగ్, ఆడే సంతోష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కేవల్ సింగ్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బోరే రవీందర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ జ్ఞానేశ్వర్, నాయకులు సుంగన్న, రాజు పాల్గొన్నారు.

వికలాంగుల ధర్నాకు సీపీఐ(ఎం) మద్దతు

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్



కొన్ని రోజులుగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్న వికలాంగులకు సిపిఐ(ఎం) నాయకులు శుక్రవారం మద్దతు తెలిపారు. ధర్నా శిబిరాన్ని జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు. 2014లో వికలాంగులు 114 రోజుల పాటు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే జోగు రామన్న వికలాంగులకు హామీ ఇచ్చారని, వారి న్యాయమైన కోరిక మేరకు వికలాంగుల కాలనీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల కోసం పోరాటాలు చేస్తున్న వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్, ఇండ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుందని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. వికలాంగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, వికలాంగుల సంఘం నాయకులు ఆరిఫా, నగేష్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమానికే పెద్ద పీట



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సంక్షేమానికి తొలి ప్రాధాన్యతను ఇస్తోందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా స్థానిక కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అటు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ అవతరణ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న పథకాలు దేశం దృష్టిని ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సహకారంతో అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపే దిశగా ముఖ్యమంత్రి కెసిఆర్ తన పాలనను కొనసాగిస్తున్నారని కొనియాడారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను అభ్యున్నతి పథంలో నడుపుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జోగుప్రేమేందర్, వైస్ ఛైర్మన్ జహీర్ రంజాని, పట్టణ అధ్యక్షుడు అజయ్, మహిళా అధ్యక్ష కార్యదర్శులు స్వరూప రాణి, మమత, మెట్టు ప్రహ్లాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మహనీయులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్, బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్న ఆనందం ఉత్సాహం కొద్దిరోజులు మాత్రమే మిగిలిందని, కేసీఆర్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత మళ్లీ తెలంగాణ ప్రజలకు కష్టాలు మొదలయ్యాయన్నారు. కెసిఆర్ కుటుంబ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అట్టడుగు స్థాయికి జారిపోయిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక నిధులు, ప్రత్యేక వ్యవస్థ ఉండేదన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత నాలుగేళ్ల వరకు నిరుద్యోగులకు ఎలాంటి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఎన్నికలకు ముందు నోటిఫికేషన్లు విడుదల చేస్తూ ఎన్నికలకు కోడ్ వచ్చిందని చేతులెత్తేసే మోసం చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు అంకత్ రమేశ్, జోగు రవి, అకుల ప్రవీణ్, వేదవ్యాస్, రాకేష్, చిలుకూరి జ్యోతిరెడ్డి, ధోని జ్యోతి, సోమ రవి, కాసర్ల శ్రీనివాస్, దవలత్ విట్టల్ పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ పెద్దపీట



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ పెద్దపీట వేస్తుందని ట్రైయినీ కలెక్టర్ శ్రీజ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె జాతీయ జెండాను ఎగురువేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీజ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల అభివృద్ధికి నిరంతంగా ఐటీడీఏ కృషి చేస్తుందన్నారు. విద్య, వైద్యంపై దృష్టి సారించి కార్పొరేట్ తరహాలో విద్యను అందించడం జరుగుతుందన్నారు. గిరి మరణాలు సంబవించకుండా ప్రభుత్వ ఆస్పత్రులన్ని బలోపేతం చేసి నిరంతరంగా వైద్య శిభిరాలు నిర్వహిస్తున్నామన్నారు. గిరిజనులు రక్తహీనత బారిన పడకుండా గిరి పోషణ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజన భవనాలు, రోడ్డు సౌకర్యానికి బీటీ రోడ్ల నిర్మాణాలను చేపట్టమన్నారు. స్వయం ఉపాధికి వివిధ రంగాల్లో రాణించేందుకు రుణాలను మంజూరు చేశామని, నక్సల్ ప్రభావిత ఏరియాలో వనబంధు కళ్యాణయోజన పథకం ద్వారా కోట్లాది నిధులు ఖర్చు చేశామన్నారు. సీసీడీపీ కింద అనేక అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతి యువకులు వివిధ రంగాల్లో రాణించేందుకు ఐటీడీఏ ద్వారా శిక్షణలు కల్పించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని ఉద్యోగులు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూఏసీ ఛైర్మెన్ కనక లక్కేరావ్, ఐటీడీఏ ఏపీఓ జనరల్ భీంరావు, డీటీడబ్ల్యూఓ దిలీప్ కుమార్, ఏవో రాంబాబు, ఈఈ భీంరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ వచ్చింది కాంగ్రెస్‌తోనే..



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని మాజీ మంత్రి చిల్కూరి రాంచంద్రారెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి చేసేది తమ పార్టీనే అన్నారు. శుక్రవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంత్రి నివాసం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అమరులైన అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు.

పట్టణంలో బైక్ ర్యాలీ

పట్టణంలోని ప్రధాన వీధుల గుండా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గాంధీ చౌక్‌లో గాంధీ విగ్రహానికి, అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత నెహ్రూ విగ్రహానికి, తెలంగాణ చౌక్‌లోని అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షల కోసం అమరులైన కుటుంబ సభ్యులకు ప్రతినెల రూ.25వేల గౌరవం వేతనం ఇస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు అల్లూరి సంజీవ్‌రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి పోడు భూమికి హక్కు పత్రం అందించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

దరఖాస్తు చేసుకున్న ప్రతి పోడు భూమికి హక్కు పత్రం అందించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఉయిక విష్ణు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో టాగ్స్ ముఖ్య నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 24 నుండి పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వటాన్ని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం తరపున స్వాగతించారు. అయితే గ్రామానికి ఒకటి రెండు హక్కు పత్రాలు కాకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్క పోడు దరఖాస్తుదారునికి హక్కు పత్రం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు పోడు పట్టాలు ఇస్తామంటూనే అనేక గ్రామాల్లో అర్హత కలిగిన వారిని గుర్తించడం లేదని వాపోయారు. గ్రామానికి రెండు లేదా మూడు మాత్రమే పట్టాలు ఇచ్చే విధంగా గుర్తించడాన్ని తప్పు బట్టారు. పోడు సర్వే సందర్భంలో శాటిలైట్ సర్వే పేరుతో ఫారెస్ట్ అధికారులు అనేక మంది ఆదివాసీల భూములను గుర్తించలేదని, జిల్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేక గ్రామాల్లో పోడు సర్వే సరిగ్గా చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. చేసుకున్న దరఖాస్తులు జిల్లా పోడు కమిటీకి చేరలేదని ఎక్కడైతే సర్వే చేయలేదో ఆ గ్రామాలను రీసర్వే చేసి వాటికి కూడా హక్కు పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టాగ్స్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్రం కిష్టన్న, మడావి నాగోరావ్, జిల్లా కోశాధికారి బైరి సోమేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఆడ అర్జున్, తుంరం ఈశ్వర్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 03 జూన్ 2023

విధుల్లో చేరిన ఐకేపీ వీఓఏలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



తమ సమస్యల పరిష్కారం కోసం గత 45 రోజులుగా సమ్మె చేపట్టిన ఐకేపీ వీఓఏలు శుక్రవారం విధుల్లో చేరారు. ఈ మేరకు స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం ముక్తేశ్వర్‌కు తాము విధుల్లో చేరుతున్నట్లు లేఖ అందించారు. ఈ సందర్భంగా వీఓఏల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు హామీ మేరకు తాము విధుల్లో చేరుతున్నట్లు తెలిపారు. 15 రోజుల వ్యవధిలో తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో తిరిగి తాము ఆందోళన బాట పడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వీఓఏలు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించలేదంటూ నాయకుల ఆగ్రహం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ప్రోటోకాల్ పాటించలేదంటూ స్థానిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ రావుతో సహా పలువురు నాయకులు ప్రెస్ గ్యాలరీలో వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన వేడుకల్లో తమకు స్థానం కల్పించారని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది వేడుకల్లో స్థానం కల్పించకపోవడం ఏంటని ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న వేడుకలకు స్థానిక జడ్పీటీసీ, ఎంపీపీతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులను స్టేజి పైకి పిలవకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తమ తీరు మార్చుకోవాలని లేదంటే బాగుండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, వాంకిడి జడ్పీటీసీ అజయ్ కుమార్, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్ పాల్గొన్నారు.

దేశంలో అభివృద్ధికి రోల్ మోడల్ తెలంగాణ

- జిల్లాలో దశాబ్ది కాలంలో శతాబ్ది అభివృద్ధి
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ (శంబీపూర్) సుంకరి రాజు
- జిల్లా కేంద్రంలో అంబరాన్నంటిన దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

భారతదేశానికి అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్‌గా నిలుస్తోందని జిల్లాలో గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో 100 సంవత్సరాల అభివృద్ధి జరిగిందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ (శంబీపూర్) సుంకరి రాజు పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అధ్యక్షతన నిర్వహించిన దశాబ్ది ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా అమరవీరుల స్తూపం వద్ద గౌరవ వందనం స్వీకరించి ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి నివాళులర్పించి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ బొర్కాడే హేమంత్ విద్యార్థులతో కలిసి ముఖ్యఅతిథికి ఘన స్వాగతం పలికారు. అమరవీరులకు పోరాట యోధులకు నివాళ్లు అర్పించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక అభివద్ధిలో జీడీపీ వృద్ధిరేటు 10.2 శాతం ఉండగా జీఎస్డీపీ వృద్ధిరేటు 13.2 శాతంతో దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందని ఇదే సందర్భంలో జిల్లాలో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి రైతు బంధు ద్వారా జిల్లాలో 1,12693 మంది రైతులు లబ్ధి పొందుతున్నారని, రైతు బీమా ద్వారా 1943 మంది లబ్ధి పొందారని, ఉద్యానవన శాఖ ద్వారా బిందు తుంపర సేద్యం కింద 1130 మందికి పరికరాలు అందించామన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో భాగంగా 126 మంది రైతులకు రాయితీ మొక్కలు పంపిణీ చేశామన్నారు. వీటితోపాటు వ్యవసాయానికి బాసటగా నిలవడానికి మార్కెటింగ్ శాఖ ద్వారా వివిధ మండలాల్లో 13 గోదాములు నిర్మించామన్నారు. సహకార శాఖ ద్వారా ఎరువులు విత్తనాలు సబ్సిడీ ద్వారా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉపాధి కల్పన కోసం 215 పరిశ్రమలకు అనుమతులు ఇచ్చామని వీటిలో నుండి 180 పరిశ్రమల ద్వారా 2084 మందికి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో వైద్య సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని గుర్తు చేశారు. దీనిలో భాగంగా జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు 50 పడకల ఆసుపత్రిని 330 పడకల ఆసుపత్రిగా మార్చినట్టు తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 56,416 మందికి వివిధ రకాల పెన్షన్ అందజేస్తున్నామని మహిళా సంఘాల అభివృద్ధి కోసం 88140 మంది సంఘ సభ్యులకు రూ.792 కోట్ల రుణాలు అందజేసినట్లు తెలిపారు. ఎస్సీల సంక్షేమం కోసం 111 మంది నిరుపేద దళితులకు 284 ఎకరాలు అందజేశామని, జిల్లాలో దళిత బంధు కింద 177 మందికి పథకాన్ని వర్తింప చేసినట్లు తెలిపారు. గిరిజన విద్యార్థుల సంక్షేమ కోసం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద విదేశీ విద్య అభ్యసించే గిరిజనులకు 10 లక్షలు ఆర్థిక సహాయంతో పాటు రూ.50 వేల వీసా 57000 టికెట్ చార్జీలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రజకులకు నాయి బ్రాహ్మణులకు జిల్లాలో 1269 ఉచితంగా విద్యుత్ మీటర్లు అందజేసినట్లు తెలిపారు. జీఓ నెం. 58 ద్వారా 18 మందికి 59 ద్వారా 9 మందికి యాజమాన్య హక్కులు కల్పించినట్లు వివరించారు. రోడ్ల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ ద్వారా 250 రహదారుల అభివృద్ధి 34 వంతెన నిర్మాణం జరుగుతుందని ఏంఆర్ఆర్ కింద మరో 98 పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీగా మార్చామని 2024 నుండి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పాఠశాలల అభివృద్ధి కోసం మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా మౌలిక వసతులు కల్పించామన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం గిరి వికాసం పథకం ద్వారా త్రీఫేస్ విద్యుత్ కనెక్షన్లు జిల్లాలో 3502 గిరిజన గ్రామాలకు అందజేశామన్నారు. యువతకు క్రీడా సౌకర్యాల కోసం తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం కోసం జిల్లా ఆవిర్భావం నుండి ఇప్పటివరకు 7 కోట్ల 36 లక్షల చేప పిల్లలు ఉచితంగా సరఫరా చేసినట్లు తెలిపారు. గీత కార్మికుల సంక్షేమం కోసం జిల్లాలో గడిచిన ఏడు సంవత్సరాల్లో 3,12,000 ఈత, ఖర్జూర మొక్కలు నాటినట్టు తెలిపారు. జిల్లా అభివద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కషి చేస్తుందని తెలిపారు. జిల్లా అభివద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, అదనపు కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయి, రాజేశం, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, పద్మ అవార్డు గ్రహీత కనకరాజు, జిల్లాలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు చేసిన కూచిపూడి నృత్యాలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ కేజీబీవీ రెబ్బెన విద్యార్థినులు చేసిన నృత్యం ఆకట్టుకున్నాయి. సాంస్కతిక సారధి బందం తెలంగాణ ప్రగతి ఉట్టిపడేలా పాటలు పాడారు. జిల్లాకు చెందిన మడవి ఇస్రు రాసిన తెలంగాణ పాటకు చెందిన సిడిని ముఖ్య అతిథి సుంకరి రాజుతో పాటు డీపీఆర్ఓ కృష్ణమూర్తి ఆవిష్కరింపజేశారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో జిల్లా జడ్పీ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవలక్ష్మి జెండా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు జెండా ఆవిష్కరించారు జిల్లా కేంద్రంలోని కేంద్ర లైబ్రరీలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు జెండా ఆవిష్కరించారు.జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ జెండా ఆవిష్కరించారు. ఉద్యోగ నిర్వహణలో క్రమశిక్షణతో ఉన్న 59 మంది వివిధ స్థాయిల ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఆవరణలో జెండా ఆవిష్కరించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనం ఆవరణలో జిల్లా అధ్యక్షుడు కరుణ గౌడ్ జెండా అవిష్కరించారు.



ఆసిఫాబాద్‌లో...



ఆసిఫాబాద్‌లో...

కాగజ్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు తెలంగాణ తల్లి చౌరస్తాలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సద్దాం హుస్సేన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జెండాలను ఆవిష్కరించారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, ప్రజా కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి చౌరస్తాలో, విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో జాతీయ జెండాలను సీనియర్స్ సిటిజన్స్‌తో పాటు విశ్రాంత ఉద్యోగులుఆవిష్కరించారు.

రామకృష్ణాపూర్ : పట్టణంలోని స్థానిక ఠాగూర్ స్టేడియంలో మందమర్రి జనరల్ మేనేజర్ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే సూపర్ బజార్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి రామాలయం తెలంగాణ అమరవీరుల స్తూపానికి, పూలమాలలువేసి నివాళలు అర్పించారు. ఆర్ కె1ఏ గనిపై తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ, దశాబ్ది వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గని మేనేజర్ జయంత్ కుమార్ తెలంగాణ అమరవీరుల స్థూపానికి, తెలంగాణ తల్లీ, ప్రొఫెసర్ జయ శంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి,జెండా వందనం చేశారు. క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మందమర్రి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని మందమర్రి ఏరియాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి జీఎం జి.మోహన్‌రెడ్డి హాజరై మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, అధికారుల సంఘం అధ్యక్షుడు రాజేందర్, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, డీవైపీఎం మైత్రేయబంధు పాల్గొన్నారు.

జన్నారం : ఎంపీపీ మాదాడి సరోజ, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామపంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పెంచికల్‌పేట్ : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సరిత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ గంగాసింగ్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై విజయ్‌కుమార్, ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఎగరవేశారు.

బెజ్జూర్ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎంపీపీ రోజా రమణి జాతీయ జెండాను ఎగరవేశారు. మండలకేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాటశాలల్లో ఉపాధ్యాయులు జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మాధవి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వాంకిడి : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రెహిమొద్దీన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ విమలాబాయి, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాధికారి మిలింద్‌కుమార్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ రెబిక, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మనుకుమార్, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ జాబిరె పెంటు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

నస్పూర్ : పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం బి.సంజీవరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, ఆర్కే-7 గని ఆవరణలో మేనేజర్ సాయిప్రసాద్, ఏజెంట్ కార్యాలయంలో ఏజెంట్ మాలోతు రాముడు, ఆర్కే న్యూటెక్ గని లో మేనేజర్ స్వామి రాజు, 5 గనిలో మేనేజర్ అబ్దుల్ ఖాదీర్, ఎస్ఆర్‌పీ-3,3ఏ లో డిప్యూటీ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, ఉపరితల గనిలో ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తంరెడ్డి, ఆర్కే-6 కొత్త రోడ్లో మంచిర్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పబ్బతినేని కమలాకర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కలవేన శంకర్ పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరించారు.

కౌటాల : తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. మండలకేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సాయన్న, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ప్రవీన్‌కుమార్, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారి రాజేష్, సహకార కేంద్రంలో సీఈఓ రాజేష్ జెండా ఆవిష్కరించారు.

భీమారం : మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం తహసీల్దార్ వాసంతి, పంచాయితీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ గద్దె రాంరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. బూరుగుపల్లి గ్రామ బస్టాండ్ వద్ద మండల జడ్పీటీసీ భుక్య తిరుమల జాతీయ జెండా ఎగురవేశారు.

భీమిని : మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య పోలీసుస్టషన్‌లో ఎస్సై మహేందర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రాజేశ్వరి జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిదంగా హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారి విజయ్, పీఏసీఎస్‌లో సీఈఓ రాజేశ్వర్ రావు విద్యావనరుల కేంద్రంలో వైద్యాధికారి మహేశ్వరెడ్డి శాఖ గ్రంథాలయంలో రామా రావు ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

కాసిపేట : మండలంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రొడ్డ లక్ష్మీ, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, దేవపూర్, కాసిపేట పోలీస్‌స్టేషన్‌లలో ఎస్సైలు, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల్లో ఆయా పాఠశాల హెచ్ఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

చింతలమానపల్లి : మండల కేంద్రంతోపాటు, వివిధ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాల, గ్రామపంచాయతీ భవనాలలో త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మన్సూర్ అలీ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి డబ్బుల శ్రీదేవి, వైస్ ఎంపీపీ మనోజీత్ మండల్, కోఆప్షన్ సభ్యులు మాజీమ్ హుస్సేన్ పాల్గొన్నారు.

కెరమెరి : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెందూర్ మోతీరాం, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జామీర్, బీఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు రాథోడ్ ఉత్తం నాయక్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాథోడ్ బయన బాయి, పోలీస్టేషన్ లో ఎస్సై వెంకటేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటేష్, వ్యవసాయ అధికారి గోపీకాంత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడు ఆడే ప్రకాష్‌లు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేన్నో త్యాగాల వల్లనే తెలంగాణ ఏర్పాటైందని అన్నారు.



కాగజ్‌నగర్‌లో...



రామకృష్ణాపూర్‌లో...



మందమర్రిలో...



జన్నారంలో...



బెజ్జూర్‌లో...



నస్పూర్‌లో...



కెరమెరిలో...





చింతలమానేపల్లిలో...

ఆర్ఆర్ఆర్ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లోని లారీ చౌక్‌లో శుక్రవారం ఆర్ఆర్ఆర్ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ ప్రారంభించారు. పట్టణంలోని పలువురు ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులను సేకరించడం, వీటిని అవసరమైన వారికి అందించి తిరిగి ఉపయోగంలోకి తీసుకురావడం ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలలో ఈ కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించడంతో శుక్రవారం ఇక్కడ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇంటిలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను పడేయకుండా మున్సిపల్ వాహనం వచ్చిన సమయంలో వారికి అందించాలని సూచించారు. వాటిని ఈ కేంద్రంలో భద్రపరిచి అవసరమైన నిరుపేదలకు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, పర్యావరణ ఇంజనీర్ ప్రణీల్‌కుమార్‌తో పాటు కౌన్సిలర్లుపాల్గొన్నారు.

'చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది'

నవతెలంగాణ-కోటపల్లి

రైతులు పండించిన దుగుబడులను ప్రభుత్వమే చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తహసీల్దార్ సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలుగామ గ్రామంలోని పీఏసీఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనఖీ చేశారు. అనంతరం రైతులతో కాసేపు వరి ధాన్యం, బస్తా బరువు వంటి విషయాల గూర్చి రైతులతో ముచ్చటించారు. వరి ధాన్యం విషయంలో రైతులు ఎవరు అధైర్య పడద్దని, వరి ధాన్యాన్ని ప్రభుత్వమే తీసుకుంటుందని అన్నారు. వరి ధాన్యం విషయంలో ఏమైనా అవక తవకలు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. వడ్లలో తాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. రైతులు లారీ వెళ్ళిన వెంటనే ట్రక్ సీట్‌ను సెంటర్ నిర్వహకూని దగ్గర్నుంచి తీసుకోవాలని అన్నారు. త్వరలోనే సెంటర్‌కి అధిక లారీలను రప్పించి వరి ధాన్యాన్ని మిల్లుకు తరలిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. తమ గ్రామంలో వరి ధాన్యంపై ప్రత్యేక శ్రద్ద చూపిస్తున్నందుకు అలుగామా సర్పంచ్ కుమ్మరి సంతోష్ మండల తహసీల్దార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



పోగొట్టుకున్న ఫోన్ బాధితురాలికి అప్పగింత

నవతెలంగాణ-నస్పూర్



పోగొట్టుకున్న ఫోన్‌ని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి శుక్రవారం ఎస్సై బాధితురాలికి అప్పగించారు. శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధి కొత్త రోడ్‌కి చెందిన కోలుగూరి పూజ ఫోన్ ఎక్కడో పడిపోవడంతో శ్రీరాంపూర్ పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి టెక్ టీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కే చంద్ర మోహన్, బ్లూ కోల్ట్ సిబ్బంది ఎం.సంపత్ హెడ్ కానిస్టేబుల్ ద్వారా ఫోన్‌ని గుర్తించి శుక్రవారం బాధితురాలికి అందజేయనైనది పోయిన తన సెల్ ఫోన్‌ను గుర్తించి అప్పగించినందుకు బాధితురాలు శ్రీరాంపూర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఎస్సై కే.రాజేష్ మాట్లాడుతూ ఎవరైనా సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా ఆ ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు.

నేడు రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-జైపూర్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవాన్ని రైతులు ఘనంగా నిర్వహించుకోవాలని మండల ప్రత్యేక అధికారి ప్రభాకర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో ఏర్పాట్లు పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన సాగు విస్తీర్ణం, పంటల దిగుబడి సాగు నీరు తదితర విషయాలపై వ్యవసాయ శాఖ రైతు వేధికల ద్వార వివరాలు తెలుపుతారన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పర్చడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు రైతు బంధు పథకం అమలు తదితర విషయాలను రైతు దినోత్సవం సందర్భంగా వెల్లడించనున్నట్లు స్థానిక వ్యవసాయ అధికారి మార్క్‌గ్లాడ్సన్ తెలిపారు. మండల పరిధిలో ఏర్పాటు చేసుకున్న రైతు వేధికల ద్వార తెలంగాణ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీఓ సత్యనారాయణ తెలిపారు.

ఎస్సై దీకొండ రమేష్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-సిర్పూర్(టి)



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసపత్రాలు అందజేశారు. దీనిలో భాగంగా సిర్పూర్(టి) ఎస్సై దీకొండ రమేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ చేతులమీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. అవార్డు అందుకున్న సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసులు మీకోసంలో భాగంగా ప్రతి కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నామని, ప్రజలకు మరిన్ని సేవలు చేయడానికి అంకితభావంతో పనిచేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

కొనసాగుతున్న పాల్వాయి పాదయాత్ర



నవతెలంగాణ-కౌటాల

బీజేపీ నియోజకవర్గ నాయకుడు పాల్వాయి హరీష్‌బాబు పాదయాత్ర శుక్రవారం మండలంలోని తాటిపెల్లి, వైగాం గ్రామాల్లో కొసాగింది. ఈ సందర్భంగా సిర్పూర్ ఆయన మాట్లాడుతూ తాటిపెల్లి గ్రామస్తులు మిర్చీ పంట పండిస్తే ఆ ఘనత కూడా నాదేనని చెప్పుకుంటున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రైతులకు వ్యవసాయ కనెక్షన్లకు ఓఆర్‌సీ బిల్లులు చెల్లించకుండా చూసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు బోరుబావులు తవ్వించుకొని, డీడీలు కట్టి, ఓఆర్‌సీ బిల్లులు చెల్లించి, మోటార్లు పెట్టుకొని ఆరుగాలం శ్రమించి మిర్చీ పంట పండిస్తే ఈ మండలంలో మార్కెట్ సౌకర్యం కల్పించకపోగా నావల్లనే మిర్చీ రైతులు అభివృద్ధి చెందారని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. మండలంలో ఒక్క చెరువు కూడా ఏర్పాటుచేయకుండా రైతులకు మేలు చేసినట్టు ఎలా అవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు నరూలె వానుపటేల్, సీనియర్ నాయకులు ఎలుములె మల్లయ్య, సుంకరి ఉమహేష్, కుంచాలల విజయ్, ఎలుములె మధూకర్, తిరుపతిగౌడ్, మృత్యుంజయ్, రోహిని నానాజీ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని వెలగనూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించగా వారిని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పాఠశాల సిబ్బంది గ్రామస్తులు సన్మానించారు. పదవ తరగతి ఫలితాలలో సామల మౌనిక 9.8, అక్కల హర్షిత 9.7 ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థులు కూడా మెరిట్స్ స్కాలర్షిప్‌లో అర్హత సాధించినట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి పోటీపడుతున్నారని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల వస్తువులు కల్పిస్తున్నారని అన్నారు. పాఠశాల సిబ్బంది గ్రామస్తులు వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిల్లకూరి శంకరయ్య, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ విజయ, ఎంపీటీసీ సభ్యురాలు చుంచు మల్లవ్వ, ఉపాధ్యాయులు రావణవేణి రవి, కాసం శ్రీనివాస్, వేణుగోపాల్, సతీష్, కృష్ణ, స్వామి పాల్గొన్నారు.

మల్కేపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థికి విదేశీ ఆహ్వానం



నవతెలంగాణ-కాసిపేట

ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల మల్కేపల్లి నుండి గతంలో ఫీడింగ్ ఛాంబర్ ప్రాజెక్ట్‌ను భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు వేములవాడ రమేశ్ తన విద్యార్థి జుముడి అంజన్నతో కలిసి రూపొందించిన ఆ ప్రాజెక్ట్ ద్వారా జాతీయ స్థాయిలో ఇన్‌స్ఫేర్ మనాక్ అవార్డ్స్‌లో 4వ స్థానం పొందారు. అలా తనకంటూ ఒక ప్రత్యేకతను పొందిన ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల మల్కేపల్లి మళ్ళీ అదే సైన్స్ ప్రాజెక్ట్‌కు అరుదైన గౌరవం లభించింది. గవర్నమెంట్ ఆఫ్ జపాన్ వారి నుండి సకుర సైన్స్‌హై స్కూల్ ప్రోగ్రాం ఆఫ్ జపాన్ ద్వారా వారి దేశమును సందర్శించే అవకాశం కల్పించింది. జపాన్ దేశమును సందర్శించి అక్కడి నూతన సాంకేతికతను దగ్గరినుంచి తెలుసుకునే అవకాశం కల్పించింది. ఇంతటి గొప్ప అవకాశం లభించడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు విద్యార్థి జుమిడి.అంజన్నను, గైడ్ టీచర్ వేములవాడ. రమేశ్ జిల్లా సైన్స్ అధికారి మధుబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఇది మంచిర్యాల జిల్లాకు దక్కిన అరుదైన గౌరవంగా కొనియాడారు. ఒక ఆశ్రమ పాఠశాల విద్యార్థిని జపాన్ దేశ ప్రభుత్వం వారు అహ్వానిచడం పట్ల గిరిజన సంక్షేమశాఖ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అజ్మీరా నరసింహ మాట్లాడుతూ తొలిసారి ఈ అరుదైన గౌరవం మల్లేపల్లి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలకి లభించినందుకు సంతోషంగా ఉందన్నారు.

ప్లాస్టిక్ వినియోగం వద్దు

నవతెలంగాణ-రెబ్బెన

శుక్రవారం బెల్లంపల్లి ఏరియా గోలేటిలో టౌన్‌షిప్ కార్యాలయం క్లబ్‌లో ఈ నెల 5న నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నీటి పొదుపు, ప్లాస్టిక్ వినియోగం, నష్టాలు, ఇంధన పొదుపు అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి సేవా సమితి సభ్యురాలు జి స్వరూపరాణి దేవేందర్ మాట్లాడుతూ మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. లేడీస్ క్లబ్ సభ్యులు ప్లాస్టిక్ వినియోగించొద్దని ఆమె సూచించారు. పర్యావరణ పరిరక్షణపై చర్చించారు. కార్యక్రమంలో లలిత గుప్తా, ప్రసాదిని రాజాజీ, పద్మస్వామి, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాల వసూళ్లలో చేతివాటం

- రూ. 11 లక్షలకు పైగా స్వాహా
- ఇద్దరు సీసీల సస్పెన్షన్
- పంచాయితీ పోలీసు స్టేషన్‌కు చేరడంతో వెలుగులోకి





నవతెలంగాణ-కాగజ్‌నగర్

మహిళల అభివృద్దే ధ్యేయంగా ఏర్పాటైన మహిళా సంఘాలలో కొంతమంది అక్రమార్కులు చొరబడి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు. గత కొన్నేళ్ల నుండి మహిళా సంఘాల సొమ్ము పక్కదారి పడుతున్నా పై అధికారుల పర్యవేక్షణ కొరవడుతోంది. ఫలితంగా ఆ సొమ్మును స్వంతానికి వాడుకుంటూ లక్షలు గడిస్తున్నారు. కాగజ్‌నగర్ మండలంలో రెండు గ్రామైక్య సంఘాలలో గత కొన్ని సంవత్సరాలుగా సొమ్ము స్వాహా అవుతున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రాంనగర్‌లో ఉన్న శ్రీ సాయి బాబా గ్రామైక్య సంఘంలో 2019 నుండి స్త్రీనిధి రుణాల వసూళ్లలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. స్త్రీనిధి రుణాలు తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు రుణ వాయిదాలు సక్రమంగా చెల్లిస్తూ వస్తున్నారు. ఇందులో కొంత మొత్తాన్ని స్త్రీ నిధి బ్యాంక్ ఖాతాలో జమ చేసి మరికొంత మొత్తాన్ని స్వాహా చేశారు. ఈ విషయం జనవరి నెలలో జరిగిన సోషల్ ఆడిట్‌లో బహిర్గతమైంది. రూ. 5,40,072 స్వాహా అయినట్లు తేలడంతో సదరు సంఘం కమ్యూనిటి కో ఆర్డినేటర్ (సీసీ) రాజేశ్వర్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. కాగా ఈ గ్రామ వీఓఏ మాత్రం సీసీ రాజేశ్వర్ అవినీతికి పాల్పడ్డట్లు ఆరోపిస్తోంది. ఈ సంఘం మీద పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యం వహించాడనే కారణంగా ఉన్నతాధికారులు సీసీ రాజేశ్వర్‌ను సస్పెండ్ చేశారు.

మరో సంఘటనలో మండలంలోని సీబాపు కాలనీ సీసీ గోవింద్‌నాయక్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇక్కడ శ్రీలక్ష్మి గ్రామైక్య సంఘంలో రూ. 6,03,992లు స్వాహా అయినట్లు సోషల్ ఆడిట్‌లో తేలింది. ఇక్కడ కూడా స్త్రీనిధి రుణాల వసూళ్లలో అవినీతి జరిగినట్లు తేలింది. ఈ సంఘంపై పర్యవేక్షణ చేయాల్సిన సీసీ గోవింద్‌నాయక్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉన్నతాధికారులు అతన్ని సస్పెండ్ చేశారు. రుణాలు చెల్లించిన మహిళా సంఘాల సభ్యులు కొత్త రుణాల కోసం కాగజ్‌నగర్‌లోని కార్యాలయంలో సంప్రదించడంతో ఈ విషయం వెలుగు చూసింది. దీనితో అధికారులు సోషల్ ఆడిట్ చేయించగా అసలు విషయం బహిర్గతమైంది. కాగా మూడు నెలలకోసారి ఆడిట్ జరుగుతున్నా ఈ విషయం వెలుగులోకి రాకుండా గత కొన్నేళ్ల నుండి ఈ తంతు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

పరస్పరం పోలీసులకు ఫిర్యాదులు!

రాంనగర్‌కు చెందిన మహిళా సంఘాల బాధిత సభ్యులు గురువారం సాయంత్రం తమ డబ్బులను సీఏ స్వాహా చేసిందని కాగజ్‌నగర్ రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లినట్లు తెలిసింది. అదేవిధంగా సదరు సీఏ కూడా తమ ఇంటిపైకి దాడికి వచ్చారని ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇది పోలీసుస్టేషన్‌కు వరకు వెళ్లడంతోనే ఈ తతంగం మొత్తం వెలుగులోకి రావడం గమనార్హం. కాగా ఈ విషయమై రూరల్ ఎస్ఐ సానియాను సంప్రదించగా సీఏ తమకు రికార్డు అందించడం లేదని మహిళా సంఘాల సభ్యులు తన దృష్టికి తీసుకురాగా, ఆమెను పిలిపించి విచారించి పంపినట్లు తెలిపారు. ఎలాంటి ఫిర్యాదు చేయలేదని ఎస్సై వివరించారు.

అవినీతి జరిగింది నిజమే

ముక్తేశ్వర్, ఏపీఎం

రాంనగర్, సి బాపు కాలనీలోని రెండు గ్రామైక్య సంఘాలలో అవినీతి జరిగింది వాస్తవమేనని ఏపీఎం ముక్తేశ్వర్ తెలిపారు. ఇది బహిర్గతం కావడంతో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు డీపీఎం యశోద విచారణ జరిపారని, ఆ నివేదిక ఆధారంగా ఇద్దరు సీసీలను ఉన్నతాధికారులు సస్పెన్షన్ చేసినట్లు ఆయన వివరించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ

నవతెలంగాణ-రెబ్బెన

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అట్టహాసంగా జరుపుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు చేసిన మేలు ఏమీలేదని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓదెలు అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్‌కు భహిరంగ లేక రాశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు తమ వేతనాలను కోల్పోయి ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కానీ, సింగరేణి యాజమాన్యం కానీ కాంట్రాక్టు కార్మికులకు చేసిందేమీలేదన్నారు. జేబీసీసీఐఓలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని, కోలిండియా వేతనాలు చెల్లించాలని చేసిన నిర్ణయాలను సింగరేణిలో అమలుచేయాల్సిన కేంద్ర ప్రభుత్వం బొగ్గు మంత్రిత్వ శాఖ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యహరిస్తుందని, ఫలితంగా కాంట్రాక్టు కార్మికుల జీవితాల్లో ఎలాంటి మార్పు రావడంలేదని, వారి సమస్యలు పరిష్కారం కావడంలేదని అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి జీవో నెం 22 అమలుచేసి కనీస వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కోలిండియాలో కాంట్రాక్టు కార్మికులకు రోజుకు రూ.1042 చెల్లిస్తుంటే సింగరేణిలో రోజుకు రూ.490 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు నెలకు సుమారు రూ.15600 నష్టపోతున్నారన్నారని, ప్రమాదంలో చనిపోయిన కాంట్రాక్టు కార్మికులకు కోలిండియాలో రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తుంటే సింగరేణిలో ఒక్క రూపాయి కూడా ఇవ్వడంలేదన్నారు.

చట్టబద్ధత సౌకర్యాలైన క్యాంటీన్ సదుపాయం, సెలవులు తదితర ఏ ఒక్కటి సంగరేణి యాజమాన్యం అమలుచేయడంలేదని ఆవేధన వ్యక్తం చేశారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా భారం పడదని, కాబట్టి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగానైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని ఈ లేఖ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.

ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నస్పూర్

ఎరుకల సంఘం వారికి ప్రత్యేక ఫెడరేషన్, బడ్జెట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కమసారం తిరుపతి అన్నారు. శుక్రవారం నస్పూర్- శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పందులను చంపివేసిన కుటుంబాలను గుర్తించి, పందులపై జీవనాధారం కొనసాగిస్తున్న కుటుంబాలకు మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలో కాంట్రాక్ట్ బేసిక్, అవుట్ సోర్సింగ్ పద్ధతిపై వివిధ శాఖలలో ఎరుకల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. జిల్లాలోని మున్సిపల్ పరిధిలో ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టించి ఇస్తుందో అందులో ఎరుకల కులస్థులకే మొదటి ప్రధాన్యత ఇవ్వాలని, నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రత్యేక స్వయం ఉపాధి పథకాలను అమలు చేయాలన్నారు. అదే విధంగా గిరిజన బంధు పథకాన్ని ముందుగా ఎరుకల కులస్తుల పేరు నమోదు చేసి ప్రతి ఎరుకల కుటుంచానికి రూ.10 లక్షలు అందజేయాలన్నారు. ఎకలవ్యుని స్ఫూర్తితో ఎరుకల హక్కుల కోసం ఉద్యమించాలని సంఘ నాయకులకు పిలుపునిచ్చారు. విరుద్యోగ యువతి, యువకులకు బ్యాంకులతో సంబంధం లేకుండా స్వయం ఉపాధి పథకాలను ప్రభుత్వం శిక్షణ నిచ్చి ఋణాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఉండాడి ఎల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్యాల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షురాలు కుర్ర రజిత, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ఉండాడి రవి, జిల్లా నాయకులు అశోక్, రాకేష్, నాగేష్, సమ్మయ్య, శ్రీను పాల్గొన్నారు.

రక్తదానమంటే ప్రాణదానం చేయడమే

నవతెలంగాణ-నస్పూర్

రక్తదానం చేయడం అంటే మరొకరికి ప్రాణదానం చేయడమే అని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్కే-8 డిస్పెన్సరీలో వృత్తి శిక్షణ కేంద్రాల్లో శిక్షణ తీసుకుంటున్న ఉద్యోగులు



ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని రక్తదానం చేసిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అలాగే డిస్పెన్సరీలో ల్యాబ్ లో నూతన సెమీ ఆటోమేటిక్ అనలైజర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ అన్ని దానముల కన్నా రక్తదానం గొప్పదని, సింగరేణి సంస్థ యువ కిరణాలతో కళకళలాడుతుందని, ఈరోజు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఈ సంవత్సరం 17 రక్తదాన శిబిరాలు నిర్వహించం జరిగిందని, ఈ రక్తదాన శిబిరాల ద్వారా 690 యూనిట్ల రక్తం రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఇలా సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధిగ్రస్థులకు, కిడ్నీ వ్యాధిగ్రస్థులకు, కాన్సర్ వ్యాధిగ్రస్థులకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ హాస్పిటల్‌లోని నిరుపేదలకు ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. కంపెనీ ఉత్పత్తితో పాటు సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎంవీటీసీ మేనేజర్ కేవి రామారావు, డిపై జీఎం(ఎస్ఎంఎంసి) ఎంవిటీసీ రాజేంద్రప్రసాద్, డివై సీఎంఓ డాక్టర్ పి.రమేష్ బాబు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లోకనాథ్‌రెడ్డి, వృత్తి శిక్షణ కేంద్రం శిక్షకులు సమ్మయ్య పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, కళలపై క్విజ్ పోటీలు

నవతెలంగాణ-రెబ్బెన

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సింగరేణి ఉద్యోగులకు కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ సంస్కృతి, కళలు అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. 25 మంది ఉద్యోగులు పోటీలో పాల్గొన్నారు. పర్సనల్ మేనేజర్ ఐ లక్ష్మణ్‌రావు పోటీలను పర్యవేక్షించారు. విజేతలకు ఈ నెల 5న సింగరేణి సంబరాల్లో భాగంగా బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జూనియర్ ఇన్స్‌పెక్టర్ చంద్రయ్య, జూనియర్ ఎస్టేట్ అధికారి సుధాకర్ పాల్గొన్నారు.

నేడు రైతు దినోత్సవం

నవతెలంగాణ-వాంకిడి

కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు దినోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని వాంకిడి, బంబారా, సోనాపూర్, బెండారా, ఇందాని, కమాన, కన్నర్‌గావ్ గ్రామాల్లోని రైతువేదికల్లో శనివారం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధిత గ్రామాల రైతులు, ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, వైస్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డుసభ్యులు, ప్రజలు ఉదయం 9 గంటలకు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో అందిస్తున్న శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణలు టాస్క్ కేంద్రంలో సోమవారం నుండి ప్రారంభం కానుందని, వారం రోజుల పాటు కొనసాగే శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం టాస్క్ కేంద్రం 7993859595 నెంబర్ సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలి

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అడ్మిషన్‌లు తీసుకోవాలని లెక్చరర్లు సూచించారు. శుక్రవారం ఆర్లీ, నవెదరి గ్రామాల్లో పర్యటించిన పదో తరగతిలో ఉత్తీర్ణులైన 10 మంది విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో చేర్చుకున్నారు. విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్య పుస్తకాలు, ఎలాంటి ఫీజు లేకుండా కళాశాలలో ఉచిత ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. కళాశాలలో ప్రవేశం పొందడం కోసం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగిందని కళాశాల లెక్చరర్లు తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్లు ఎం చంద్రయ్య, రాజమౌళి, ఎల్ శ్రీధర్, డి కిరణ్‌కుమార్, సంతోష్ పాల్గొన్నారు.

త్వరలో హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్స్ ట్రైనింగ్ బ్యాచ్ ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఆర్టీసీ డిపోలో హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్స్ ట్రైనింగ్ కొత్త బ్యాచ్ త్వరలో ప్రారంభించనున్నామని డిపో మేనేజర్ కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు హెవీ మోటార్ డ్రైవింగ్ నేర్చుకోవడానికి డిపో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం 30 రోజులు ఉంటుందన్నారు. దీనికి ఫీజు రూ.15600 ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు తప్పనిసరిగా లైట్ మోటర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు అదిలాబాద్ డిపో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్‌స్పెక్టర్ జి విష్ణు సెల్ నెంబర్ 7382840166ను సంప్రదించాలని సూచించారు.

డిప్యూటేషన్‌పై పని చేసేందుకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఇంగ్లీషు మీడియంలో డిప్యూటేషన్‌పై పని చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ ప్రణీత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలలో పని చేస్తున్న అర్హత గల ఉపాధ్యాయులు సంబంధిత హెడ్ మాస్టార్లు ఈనెల 8లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ఇందులో స్కూల్ అసిస్టెంట్ గణితం ఒకటి, బయలాజికల్ సైన్స్ ఒకటి, సోషియాలజి ఒకటి, ఇంగ్లీష్ ఒకటి, హిందీ ఒకటి, తెలుగు ఒకటి, ఎస్జీటి మూడు చొప్పున పోస్టులు ఉన్నాయన్నారు.

బీజేపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణ కాంగ్రెస్ నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి సమక్షంలో బీజేపీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ టౌన్ జెనరల్ సెక్రటరీ మేకల ప్రశాంత్, మల్యాల సంప్రీత్ బీజేపీలో చేరారు. వారికి సుహాసినిరెడ్డి పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు చరమగీతం పాడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలందరు బీజేపీ పాలన రావాలని కోరుకుంటున్నారన్నారు.